# తారుమారు

## 1

రాత్రి పదిగంటలకు నెల్లూరు చేరుకొన్న వాల్తేరుప్యాసింజర్‌లో నుంచి దిగాడు గణపతి అతడింతకు ముందెప్పుడూ నెల్లూరు వచ్చినవాడు కాదు ఇప్పుడుకూడా అతడు నెల్లూరికి రావలసిన ప్రమేయం లేదు అతనిలోని 'దేశయాత్రా విజిగీష' అప్పుడప్పుడు ఈలా అతణ్ణి కొత్తకొత్త చోట్లకు లాక్కొనిపోతూవుంటుంది

స్టేషన్‌నుంచి ఒక ఫర్లాంగు వచ్చిన తరువాత గణపతికి భోంచేదాం అనిపించింది వెంటనే దగ్గర్లోవున్న ఒక హోటల్లోకి దూరి, చేతిలోవున్న తన సూట్‌కేసును ఒక మూల పెట్టి ఒక గదిలోకి వెళ్ళి భోంచేశాడు గుడ్డిదీపపు వెల్తురులో కునికిపాట్లు పడుతున్న మేనేజరుకు బిల్లు డబ్బు చెల్లించి అతడు సూట్‌కేసు నెత్తుకొని వీధిలోకివచ్చి నడవడం ప్రారంభించాడు

రోడ్డు కిరువైపులా వున్న మేడల్ని చూస్తూ ముగ్ధుడై నడుస్తున్న గణపతికి రానురాను సూట్‌కేసు బరువుగా కనపడసాగింది రెండుమూడు పంచగుడ్డలు, ఒకటి రెండు షర్టులు తప్ప ఆ సూట్‌కేసులో మరేమీ లేదని గణపతికి నిశ్చితంగా తెలుసు అయితే ఇంతవరకూ తేలికగా వుండిన సూట్‌కేసు ఇంత బరువుగా తోస్తున్న దెందుచేత? గణపతి ఒక దీపం వెల్తురులో తన సూట్‌కేసును తెరచి చూచాడు ఆశ్చర్యం! దాన్లో పంచలూ లేవు షర్టులూ లేవు వివిధ పరిమాణాలు గలిగిన నల్లరాళ్లు మాత్రం నిండుగా పేర్చబడి వున్నాయి గణపతికి ఏంచేయడానికీ తోచలేదు పోలీసులకు రిపోర్టు చేద్దామనుకొన్నాడు కానీ పోలీసువాళ్లతో లేనిపోని చిక్కులు తటస్థించుతాయని ఆ ప్రయత్నం విరమించుకొన్నాడు ఆ నడివీధిలో రాళ్లతో నిండివున్న సూట్‌కేసును తెరచిపెట్టుకొని వుండడం ఎవరైనా చూస్తే తప్పక అనుమానిస్తారన్న భయంతో గణపతి దాన్ని ఆలానే మూసి భుజంమీద పెట్టుకొని నడవసాగేడు

కొంతసేపటికి గణపతికి వున్న సూట్‌కేసు సమస్యతోబాటు లేని ఇంకొక సమస్యకూడా దాపురించింది ఎక్కడ పండుకొని నిద్రపోవడం? జరుగుతున్నది చలికాలం కాబట్టి గణపతికి ఈసమస్య అతిభీషణంగా కన్పడ సాగింది

ఒక మూడంతస్తుల మేడలో దీపాలు వెలుగుతున్నాయి మేడ కెదురుగా వీధిలో ఒక కారు నిలబడివుంది గణపతి ఏమాత్రం ముందూవెనకా ఆలోచించకుండా కారులో దూరి సూట్‌కేసును సీట్‌పైన వేసి, తాను వెనుక సీటుక్రింద దూరి చలికి వెచ్చగా ఉండడంచేత హాయిగా నిద్రపోసాగాడు

(ఎంతటి తెలివిహీనుడైనా పరాయివాళ్ల కారులో దూరి ఈవిధంగా నిద్రపోతాడా? ఇదంతా రచయితయొక్క అభూత కల్పన అని పాఠకులు ఎదురు తిరగవచ్చు కానీ గణపతి పల్లెటూరివాడు నిద్రవచ్చింది గాబట్టి అతడు తనకు సౌకర్యంగా తోచిన చోట పండుకొని నిద్రపోయాడు ఇది ఒక అపరాధంగా అతడు పరిగణించడు)

## 2

గణపతి ఉలిక్కిపడి లేచాడు కారు తీవ్రవేగంగా పరుగెత్తుతున్నది ముందుసీటులో ఎవరో ఇద్దరు మాట్లాడుకొంటున్నారు ఆ యిద్దరిలో ఒకడు పాతికేళ్ల యువకుడు వాడంటున్నాడు 'మంజులా, మనం గూడూరు దగ్గర దగ్గర వచ్చేశాం గదూ'

ఎక్కడి నెల్లూరు, ఎక్కడి గూడూరు!

సీటుక్రింద ఉక్కిరి బిక్కిరి అవుతున్న గణపతి ఆపుకోలేక ఒక దగ్గు దగ్గేశాడు వెంటనే కారు నిలచిపోయింది

'ఎవరు నీవు?' అని గద్దించాడు యువకుడు గణపతి 'నేను చిత్తూరు జిల్లావాణ్ణండీ! రాత్రే నెల్లూరికి వచ్చాను వెచ్చగా వుండడంవల్ల కారులో నిద్రపోయాను కారు నిలపండి దిగి వెళ్లిపోతాను' అన్నాడు

'సూట్‌కేసును తెచ్చి దభేలున సీట్‌పైన వేశావే అప్పుడుగూడా నీకు మెలకువ రాలేదా మృగమా' అని ఆ యువతి ఝంకారు పడడం ప్రారంభించింది

'నిజం చెప్పు నువ్వు పరదేశివా? లేక పోలీసువాడివా!' అని గద్దించాడు యువకుడు

'అయ్యో! నాకేం తెలియదండి రాత్రి పదిగంటలకు ముందు నాకు నెల్లూరే తెలియదండీ' అని గణపతి సవిచారంగా విన్నవించుకొన్నాడు

'అయితే, మేమింతవరకూ మాట్లాడిన మాటలు నువ్వు విన్నావుగదూ?' అన్నది యువతి 'లేదమ్మా నాకిప్పుడే మెలకువ వచ్చింది' అన్నాడు గణపతి

అందుమీదట యువకుడన్నాడు 'ఏమో నువ్వు అమాయకుడుగా కన్పడుతున్నావు నీకొకవేళ మావిషయం తెలిసినా పరవాలేదు ఇదో నా ప్రక్కన వున్న ఈ

శ్రీ మధురాంతకం రాజారాం


**నారసింహ లేహ్యము**

బంగారు చేర్చబడినది మేహము, నిక్కాక్, నిస్సత్తువ శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 రు|| డబ్బి రు 3-4-0 పోస్టేజి 10 అ, వి సి ఏ క్షకం పెసి "ఆయుర్వేదసమాజం" పెరిదేపి-నెల్లూరు జిల్లా

అమ్మాయి ఈ కారు నిలచియుండిన యింటి యజమాని కుమార్తె ఈమె నన్ను ప్రేమించింది'

హఠాత్తుగా గణపతి అడ్డువచ్చి 'అయితే మీరీమెను లేవదీసుకు పోతున్నారన్నమాట' అని నోరు నొక్కుకున్నాడు

'అవునవును నువ్వు దిగు అదిగో గూడూరు రైల్వేస్టేషన్ అక్కడికి వెళ్లి ఏదైనా రైలు వుందేమో కనుక్కొని నెలూరు వెళ్లు' అని యువకుడు కారు నిలిపేశాడు.

గణపతి కారులో అక్కడక్కడా తడిమి సూట్ కేసు పెట్టుకొని క్రిందికి దిగాడు అతని మనసు అనేక అందోళనలతో నిండివుండడంవల్ల తన సూట్ కేసు మరలా తేలికయిందని గాని, అసలా సూట్ కేసు తనదో, మరెవరిదోనని గాని కనిపెట్ట లేక పోయాడు.

## 3

రాత్రి మూడుగంటలకు గణపతి మరలా నెల్లూరుస్టేషన్‌లో దిగాడు. ముందటి సారి వలె ఈసారి అతనికి నెల్లూరిలో గమ్యస్థానం లేకపోలేదు. అతడు నేరుగా మూడంతస్తుల మేడదగ్గరకు వెళ్లి తలుపుతట్టాడు. అరవైఏండ్ల పెద్దమనిషి తలుపు తెరుస్తూ 'ఏమండీ! వారు దొరికారా? వారు దొరకారా?' అని ఆతురతతో ప్రశ్నించాడు.

'వాళ్లీసరికి నూరుమైళ్లు వెళ్లిపోయివుంటారండీ' అన్నాడు గణపతి.

'మీకెట్లా తెలుసు? వాళ్లని మీరు చూచారా? చూచివుంటే తక్షణం ఎందుకు అరెస్టు చెయ్యకూడదు?' అని ప్రశ్నల్ని కురిపింపసాగాడు యింటి యజమాని.

గణపతి తనకుగల లౌకికజ్ఞానాన్నంతా ఉపయోగించి 'అబ్బే! మీరు చాలా తొందరపడుతున్నారండి. మీ కుమార్తె ఏమీ వయసురాంది గాదు. ఎంత చీకటైనా ఆమెకు ఇరవై ఏండ్లుంటాయని గుర్తించాను. కాబట్టి' అని యింకో ఏమో చెప్పబోతున్నాడు. ఇంతలో ఇంటిఖామందు అగ్రహోదగ్రుడైపోయి 'ఏమయ్యా! నీకు పిచ్చిగిచ్చేమయినా పట్టిందా? 'మీ కుమార్తె, మీకుమార్తె!' అంటున్నావు నాకు కుమార్తెలేలేరు? అన్నాడు. గణపతి నిశ్చేష్టుడై 'అయితే, నేను యింటిని మరచిపోయి వుంటాను!' అని వెనుతిరిగాడు. ఇంటి ఖామందు గణపతి చేయి పట్టుకొని 'అసలు విషయమేమిటయ్యా?' అని అడిగాడు. గణపతి కారులో ఎక్కి పండుకొన్నప్పటి నుంచీ జరిగిందంతా ఏకరువుపెట్టాడు. అంతా విన్న ఇంటి యజమాని రొమ్ము బాదుకుంటూ 'అవెధవలేనయ్యా! నాకు టోపీవేసినట్లే నీకూ వేశారు వాళ్లు నీకు చెప్పిన కథంతా శుద్ధ అబద్ధం సాయంత్రం ఏడు గంటలకు ముందు వాళ్ళిద్దరో నే నెరుగను జబర్దస్తీగా కారులో వచ్చారు ఏవో లేనిపోని సంబంధాలు చెప్పి యువకుడు నాతో దగ్గరి బంధుత్వం ఏర్పరుచుకొన్నాడు ఇవతల వీడు నాతో బాతాఖానీ చేస్తుండగా, అవతల వానితోగూడా వచ్చిన పిల్ల లోపలికి వెళ్లి నా నగల పెట్టెను తస్కరించింది కాదు కాదు పెట్టె అలా వుండగానే లోపలవున్న నగలు మాత్రం మాయమైనాయి తిరువాత పదకొండు గంటలకు వాళ్లు వెళ్లిపోయారు నావలే నువ్వూ ఒక బుద్ధిహీనుడివి అయ్యో! వల్లోపడిన పిట్టల్ని వదిలేశావే' అంటూ దుఃఖింపసాగేడు

గణపతి ఆ పెద్దమనిషిని ఓదార్చ చూచాడు. 'అంతా తెలిసిన మీబోటివాళ్ళే ఈలా చింతిస్తే నేనేం చెప్పగలనండీ. ఈ ప్రపంచమంతా మోసంతోనే నిండిపోయివుంది నా విషయమే చూడండి ఇదే ఫ్లూర్లో అయిదు నిమిషాల్లో భోంచేసి వచ్చేసరికి నా పెట్టెలో గుడ్డలకు బదులు రాళ్లు నిండివున్నాయి మీరే చూడండి' అంటూ గణపతి తెరచుకోకుండా మారాము చేస్తున్నా విడువకుండా తన బలవంతంమీద సూట్ కేసును తెరిచాడు అద్భుతం! ఆ సూట్ కేసులో రాళ్లు లేవు! అమూల్యములైన ఆభరణాలు నిండివున్నాయి!

'ఇవే నా నగలు! ఇవే నా నగలు!' అని ఇంటి యజమాని ఆనంద సంభ్రమాల్తో కేకలు వేయసాగాడు

## 4

ఇదే సమయానికి నాయుడుపేటకు దాదాపు మూడుమైళ్లదూరంలో వస్తున్న కారులో 'అయ్యయ్యో! మోసం! ఈ పెట్టెలో నగలు లేవండి! వట్టి నల్లరాళ్లు మాత్రమున్నాయి' అనే చావుకేకలు వెలువడ్డాయి. ★

